ప్రజాశక్తి

గురువారం 5 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పేదలందరికీ ఇళ్ల పథకంలో...

విఎంఆర్‌డిఎ బడా వ్యాపారి!

- జగనన్న హౌసింగ్ కాలనీల్లో కొత్త మోసం
- 5వేల ఎకరాలు 81 లే-అవుట్లలో 15 శాతం బల్క్ ల్యాండ్ ఒకేచోట సొంతం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జగనన్న హౌసింగ్ కాలనీల్లో కొత్త రకం మోసం కనిపిస్తోంది. ఈ పథకం లబ్ధిదారుల కంటే విఎంఆర్‌డిఎకే మేలు చేస్తుందన్నది తేటతెల్లమైంది. 'నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు' పథకం సదవకాశాన్ని విఎంఆర్‌డిఎకు కల్పించింది. దీంతో విఎంఆర్‌డిఎ కొత్త తరహాలో భూ వ్యాపారానికి తెర తీసింది. జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా నిరుపేద లబ్ధిదారునికి కేవలం సెంటు భూమితో సరిపెట్టేసి... 81 లే-అవుట్లలో విఎంఆర్‌డిఎ మౌలిక వసతులను అభివృద్ధి చేసి.. 1.4 లక్షల మందికి ఇళ్ల స్థలాలను అందించేందుకు జగనన్న 'లే అవుట్ ప్లాన్'లను రూపొందించింది. ఈ స్కీమ్‌లో రూ.వందల కోట్లను విఎంఆర్‌డిఎ చేజిక్కించుకునే వ్యూహం దాగివుంది. సెంటు భూమి పేదలకు ఇవ్వడం అంటే వారి పేదరికాన్ని అగౌరవ పరచడమే అన్న కోర్టుల వ్యాఖ్యానాలూ లేకపోలేదు.

ఒకే చోట 500 ఎకరాల బల్క్ ల్యాండ్ పార్శిల్

విఎంఆర్‌డిఎ ఇలా చేసినందుకు గానూ 15శాతం బల్క్ ల్యాండ్ అంటే 5వేల ఎకరాల్లో 500 ఎకరాలకు పైగానే పొందనుంది. ఇదంతా 'ఒకే చోట' బల్క్ ల్యాండ్ పార్శిల్‌ను చేజిక్కించుకోనుంది. గతంలో ఉన్న ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి లే-అవుట్ స్థలంలోనూ విఎంఆర్‌డిఎ ఇలా అభివృద్ధి చేసినందుకు గానూ ప్రతిఫలం 15శాతం వాటా ఉండేది. అక్కడో ముక్క ఇక్కడో ముక్క వల్ల ఆర్థికంగా లాభం ఉండకపోవడంతో తాజాగా పెద్ద మొత్తం (బల్క్) కొట్టేసేందుకు ప్లాన్ రూపొందించింది. విఎంఆర్‌డిఎ వాటా 15శాతం పక్కనపెట్టేసి మిగతాది పేదలకు ఇచ్చేలాగ అనుమతులను తాజాగా తెచ్చుకుంది. ప్రభుత్వ వ్యాపార సంస్థగా విఎంఆర్‌డిఎ ఉందన్న విమర్శలను బలం చేకూరేలాగ పథక రచన చేసుకుంది. బల్క్ ల్యాండ్ పార్శిల్‌తో ఆర్థికంగా వందల కోట్లు.. లేదంటే రూ.వేల కోట్లు ఆదాయం సమకూరనుంది. పేదల పథకంలోనూ రూ.కోట్లు కొట్టేసే సర్కారీ విధానం ఇలా ఉంది..

ఉమ్మడి విశాఖ జిల్లాలో జగనన్న లే అవుట్‌లు

ఉమ్మడి విశాఖ జిల్లాలోని విశాఖ, అనకాపల్లి, ఆనందపురం, గాజువాక, పెదగంట్యాడ, పద్మనాభం, పరవాడ, పెందుర్తి, సబ్బవరం తదితర మండలాల్లో సుమారు 5వేల ఎకరాల్లో జగనన్న లే-అవుట్ ప్లాట్లకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఇలా 81 లే అవుట్లను గడచిన ఏడాదిన్నర కాలంగా విఎంఆర్‌డిఎ అభివృద్ధి చేసింది. ఇప్పటివరకూ సుమారు రూ.150కోట్లు ఖర్చు చేసేందుకు పరిపాలనా అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఇలా వ్యయం చేసినందుకు ప్రతిఫలంగా 15శాతం వాటాను విఎంఆర్‌డిఎ పొందాల్సి ఉంది. అయితే ప్రతి లే-అవుట్‌లోనూ 15శాతం భూమి తీసుకోవడం కంటే బల్క్ ల్యాండ్ పార్శిల్స్‌ను తమకు అందించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి విఎంఆర్‌డిఎ

మిగతా 2లో..

ముగిసిన తులసీరావు శకం

విశాఖ డెయిరీగా చైర్మన్‌గా 35 ఏళ్లు



ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, కలెక్టరేట్, యలమంచిలి విలేకరి

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు శకం ముగిసింది. ఆయన హైదరాబాదులోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. యలమంచిలి మేజర్ పంచాయతీకి 25 ఏళ్ల పాటు సర్పంచ్‌గా పనిచేశారు. తులసీరావుకు ముందు ఆయన తండ్రి, తాత యలమంచిలి సర్పంచ్‌గా ఉన్నారు. సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటివరకు ఆ పట్టును ఆయన నిలబెట్టుకున్నారు. తన కుమార్తె రమాకుమారిని సర్పంచ్‌గానూ, రెండుసార్లు యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గెలిపించుకున్నారు. 1989లో విశాఖ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మరణించే వరకు కొనసాగారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తన పదవిని కాపాడుకోగలిగారు. ఆయన ఆరోగ్యం రెండేళ్ల నుంచి బాగోలేకపోవడంతో ఆయన రెండో కుమారుడు ఆనందకుమార్‌కు డెయిరీ కార్యకలాపాల బాధ్యతను అప్పగించారు. డెయిరీ వైస్‌చైర్మన్ బాధ్యతలు ఆనందకుమార్ చేపట్టాక డెయిరీ వ్యవహారాలన్నీ ప్రత్యక్షంగా చూస్తున్నారు. 1962లో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా తులసీరావు కొంతకాలం పనిచేశారు. రెండుసార్లు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. డెయిరీ ద్వారా కొన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలను నిర్వహించి పాల ఉత్పత్తిదారుల్లో గుర్తింపు పొందారు.

కెజిహెచ్ భావనగర్, గుండె జబ్బుల విభాగాల అభివృద్ధికి డెయిరీ నిధులు అందజేశారు. చోడవరం, అనకాపల్లి, మాడుగల, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సిఎస్ఆర్ నిధులతో వంతెనలు, కల్వర్టుల నిర్మాణం, పలు గ్రామాల్లో కల్యాణ మండపాలు నిర్మాణం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం వంటివి నిర్మించారు. శీలానగర్‌లో విశాఖ డెయిరీ ట్రస్ట్ తరపున కృషి ఆస్పత్రి (ప్రస్తుత కిమ్స్) నిర్మించారు. పాడి రైతుల పిల్లలకు ప్రత్యేక పాఠశాల, ఇతర పాఠశాలల్లో చదువుకున్న పిల్లలకు ప్రోత్సాహకాలు అందజేశారు. నర్సింగ్ పాఠశాలను కూడా ఏర్పాటుచేశారు. కుమారుడు ఆనంద్ కుమార్ టిడిపి తరపున 2019 ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు స్థానం నుంచి పోటీచేసి ఓటమి చెందాక, వైసిపిలో చేరారు. ప్రస్తుతం వైసిపి

మిగతా 2లో..

నేడు సిఎం రాక

తులసీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం యలమంచిలి రానున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

వైసిపి నేత 'దామా' భూకబ్జాలపై టిడిపి ఆందోళన

▶ వార్త 3లో..

రోడ్లపై ర్యాలీలు, సభలు నిషేధం అప్రజాస్వామికం

▶ వార్త 5లో..

చీమలాపల్లిలో తాగునీటికి కటకట

▶ వార్త 4లో..

భయానికి అంబాసిడర్ జగన్మోహన్‌రెడ్డి

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : భయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మారిపోయారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత ఆరోపించారు. విశాఖలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పిరికి తనానికి పాస్‌పోర్ట్ తీసుకుంటే వైఎస్ జగన్ అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. పరదాల మాటున సభలు నిర్వహిస్తున్నారని, జనాలలోకి వెళ్లాలంటే భయపడుతున్నారని విమర్శించారు. సిఎం సభల్లో నల్ల రంగు, పసుపు రంగు దుస్తులు కనపడకూడదంటున్నారని, ఇంత భయం దేనికని ప్రశ్నించారు. జగన్ భయపడుతున్నారనడానికి కుప్పంలో పోలీస్ చర్యలే నిదర్శనమన్నారు. కందుకూరు సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. గుంటూరులో ఘటన మాత్రం వైసిపి కుట్ర కనిపిస్తోందని, దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిఒ 1 ఇచ్చిన మరుసటి రోజే రాజమండ్రిలో ఇరుకు సందులో సిఎం జగన్ రోడ్ షో చేయవచ్చా అని ప్రశ్నించారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి ఐదుగురు మృతిచెందితే మద్యం నిషేధించారా, కచ్చులూరులో బోట్ ప్రమాదం జరిగి పలువురు మృతి చెందితే పర్యాటక ప్రయాణాలు ఆపేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం జగన్ సభలు జరపడానికి, టిడిపి నేతలను అరెస్టులు చేయటానికే పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలుగు మహిళ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, కార్యదర్శి నక్క పద్మ పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ నిర్వీర్యం తగదు

ప్రజాశక్తి-ఉక్కునగరం, కలెక్టరేట్ విశాఖ

ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, కార్మిక వర్గాన్ని నడి రోడ్డు పాలుచేసేందుకు కేంద్రం ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, దీన్ని పోరాటాల ద్వారా అడ్డుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టంచేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 692వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ డబ్ల్యుఎండి, యుటిలిటీస్, అడ్మిన్, టిఎ విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, కో-కన్వీనర్ ఎన్.రామచంద్రరావు, నాయకులు జె.రామకృష్ణ, గుమ్మడి నరేంద్ర తదితరులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ పరిశ్రమల వల్ల దేశంలో ఆర్థికాభివృద్ధి జరిగిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయివేటీకరణపై పునరాలోచించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలలో మాత్రమే కార్మిక హక్కులు, సంక్షేమం, పర్యావరణ రక్షణ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పరిసరాల అభివృద్ధి తదితర సామాజిక హితమైన అంశాలు అమలవుతాయని తెలిపారు. వేతన సవరణపై గందరగోళానికి గురిచేయడం కేంద్రానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఈశ్వరరావు, వివిఎస్.వరప్రసాద్, బి.బాలస్వామి, ఎన్.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

కార్పొరేట్ మిత్రులకు స్టీల్‌ప్లాంట్‌అమ్మకం సరికాదు

కలెక్టరేట్, విశాఖ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ కార్పొరేట్ మిత్రులకు విక్రయించాలని చూడటం సరికాదని, ఈ

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పేదలందరికీ ఇళ్ల పథకంలో..

'విఎంఆర్‌డిఏ' బడా వ్యాపారి!

కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ,మల్లికార్జున లేఖ రాశారు. ఈ 81 లే-అవుట్లలో ప్రతి ఒక్కటీ 15శాతం వాటాను కలిగి ఉండడం కంటే పెద్ద మొత్తంలో భూమి ఒకే చోట కలిగి ఉంటే విఎంఆర్‌డిఎకు వచ్చే ఆదాయం చాలా అధికంగా ఉండనుందనే అంచనాలతో ఈ లేఖ రాశారు. పేదల సెంటు భూమి వద్ద లే-అవుట్లను పెద్దలు ఎవరూ కొనడానికి సుముఖత చూపకపోవడమే కారణమన్నది విఎంఆర్‌డిఎ బలంగా నమ్ముతోంది..

ల్యాండ్ పూలింగ్‌కు ఊపు... భీమిలిలో 239 ఎకరాలు గుర్తింపు...

ఇలా విఎంఆర్‌డిఎకు సుమారు 500 ఎకరాలకు పైగానే రావాల్సి ఉండగా భీమిలిలో ఇప్పటికే 239 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించారు. మిగిలిన భూమి కోసం అన్వేషణ కొనసాగుతోంది. విఎంఆర్‌డిఎ ఆర్థిక పరిపుష్టికి ఇది మంచి సూచనగా అధికారులు భావించి ల్యాండ్ పూలింగ్‌లో స్పీడ్ పెంచేందుకు సిద్ధమయ్యారు. అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వనరుల సమీకరణ అంటూ దీనికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున నామకరణం చేశారు. ఈ లే-అవుట్ల అభివృద్ధికి పైన తెలిపినట్లు ఇప్పటికే రూ.250కోట్లతో పాటు అధునాతన మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ.50 కోట్లు విఎంఆర్‌డిఎ ఖర్చుచేయనుందని కూడా సదరు ఉన్నతాధికారి వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ల్యాండ్ పూలింగ్ ప్రక్రియకు కేసుల రూపంలో తొలుత అడ్డు తగిలిన విషయం తెలిసిందే. ఎపి హైకోర్టు 2022 మొదటి త్రైమాసికంలో ఈ కేసును కొట్టివేసింది. దీంతో ల్యాండ్ పూలింగ్ కోసం మండలాల్లో తహశీల్దార్లను పరుగులు పెట్టించే దిశగా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. పేదలందరికీ జగనన్న కాలనీలు లే-అవుట్లలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో 1.4లక్షల ఇళ్ల స్థలాలను ఒక్కో లబ్ధిదారునికి సెంటు భూమి చొప్పున ఇవ్వనున్నారు. విఎంఆర్‌డిఎ పెట్టిన ఖర్చులకు బదులుగా 15శాతం బల్క్ ల్యాండ్ పార్శిల్‌తో భవిష్యత్‌లో బడా వ్యాపారం చేయనుందన్నది స్పష్టమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వమూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.

ముగిసిన 'తులసీరావు' శకం

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. గురువారం ఎలమంచిలిలో తులసీరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

పలు అవార్డులు

తులసీరావు కాలంలో విశాఖ డెయిరీ అనేక అవార్డులు సొంతం చేసుకుంది. 2003లో ఎనర్జీ అండ్ ఫ్యూయల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి జాతీయ అవార్డు లభించింది. వాల్తేరు రోటరీ క్లబ్ కార్పొరేట్ సిటిజన్ అవార్డు అందజేసింది. పాల ఉత్పత్తులను చేస్తున్నందుకు ఉత్తమ డెయిరీగా 2009లో నేషనల్ ప్రొడక్టవిటీ కౌన్సిల్ అవార్డును కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకుంది. ఇలా అనేక అవార్డులు, ప్రశంసలు పొందింది.

సంతాపం

ఎంవిపి కాలనీ : విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతిపట్ల వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు సంతాపం ప్రకటించారు. ఆయన పాడి రైతులకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

ప్రభుత్వ రంగ నిర్వీర్యం తగదు

ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మల్లయ్య స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 643వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఎఫ్‌టియు కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని రైల్వేలు, పోర్టులు, బ్యాంకులు, ఎల్ఐసి, ఆఖరికి రక్షణ రంగాన్ని కూడా ప్రయివేటీకరణ చేయడానికి పూనుకుందని విమర్శించారు. అనేక పోరాటాలు ఫలితంగా ఏర్పాటైన విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం కేంద్రం రూ.4980 కోట్లు పెట్టుబడి పెట్టిందని, స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వానికి పన్నులు, డివిడెండ్లు రూపంలో రూ.44 వేల కోట్లు చెల్లించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.9 వేల కోట్లు స్టీల్‌ప్లాంట్ చెల్లించిందన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచే చర్యలకు పూనుకుందని విమర్శించారు. సొంత గనులు సమకూర్చని కేంద్రం, ఇటీవల బొగ్గు సరఫరాను బలహీనపరిచిందన్నారు. బొగ్గు కొరత వల్ల స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి తగ్గుతుందని, తద్వారా ప్లాంట్ నష్టాలలో ఉందని చెప్పాలని కేంద్రం చూస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యలను విరమించాలని, లేకుంటే తీవ్రస్థాయిలో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వై.కొండయ్య, బి.భూషణం, కె.తౌడు, పూర్ణచంద్రరావు, డి.బంగారి, డి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి ఆర్గానిక్ మేళా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జనవరి 6 నుంచి 9వ తేదీ వరకు విశాఖ లోగో- ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల, వినియోగదారుల 3వ విశాఖ ఆర్గానిక్ మేళా -2023 ను ఎంవిపి కాలనీలోని గాడి రాజు పాలెస్‌లో నిర్వహిస్తున్నామని. విశాఖ ఆర్గానిక్ మేళా అధ్యక్షులు పిఎల్ఎన్ రాజు తెలిపారు. ఎంవిపి కాలనీలోని గాడి రాజు పాలెస్‌లో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆర్గానిక్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమన్ని 6వ తేదీన మిజోరం గవర్నర్ కె.హరిబాబు, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి జి అమర్‌నాథ్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మేళాలో ప్రకృతి ఆధారిత పంటలు, ఉత్పత్తులు, ఔషధ మొక్కలు, విత్తనాలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్ర్యమంలో భారత కిసాన్ సంగ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, రైతు మిత్ర ప్రతినిధి దాట్ల వర్మ, సత్వా మధుసూదన రెడ్డి, గ్రీన్ క్లైమేట్ టీమ్ జెవి.రత్నం, జగదీష్, అగ్రికల్చర్ శాస్త్రవేత్త కుర్ర అశోక్ కుమార్ , గో- ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల సంఘం కార్యదర్శి డాక్టర్ షణ్ముఖ రావు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్‌ను సందర్శించిన వీసీ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ వద్ద ఏర్పాటుచేసిన అఖిల భారత డ్వాక్రా బజార్‌లో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రదర్శన డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం జరిగిన నృత్య ప్రదర్శనకు ముగ్ధుడై నృత్య కళాకారిణి శ్రాగవికి డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి ఇచ్చిన జ్ఞాపికలను వీసీ అందించారు.

నృత్య కళాకారిణి శ్రాగవికి జ్ఞాపికను అందిస్తున్న విసి ప్రసాదరెడ్డి

శ్రీనివాస మోహన్ కార్ షోరూమ్ ప్రారంభం

కార్ల షోరూమ్‌ను ప్రారంభిస్తున్న కాయల వెంకటరెడ్డి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మద్దిలపాలెంలో శ్రీనివాస మోహన్ కార్ల షోరూమ్‌ను మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెకండ్ హ్యాండ్ కార్లను ఈ షోరూమ్‌లో విక్రయించనున్నట్లు తెలిపారు. తెట్ల శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, రాఘవులు అధినేతలుగా మొదలుపెట్టిన వ్యాపారం వియవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ కాయల సూరారెడ్డి, కర్రి మురళీకృష్ణరెడ్డి, సాడి కేశవ్‌రెడ్డి, సాడి శివరెడ్డి, సత్తి వీర రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్చంట్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖపట్నం ప్లేవుడ్, గ్లాస్, లామినేట్ (మర్చంట్స్) అసోసియేషన్ 2023 - 25 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం హోటల్ రాక్ డేల్‌లో నిర్వహించారు. సంఘ నేతలు భాను ప్రసాద్ అగర్వాల్, ఎవిఎస్ఎస్ ప్రసాద్, అమృత్ పటేల్ ఆధ్వర్యాన అధ్యక్షులుగా పి.వెంకట నారాయణరాజు, కార్యదర్శిగా రాజేష్ సంకాలా, కోశాధికారిగా హరీష్ రాజ్ పురోహిత్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని సంఘ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ల ఉపాధ్యక్షులు పికె.పార్థసారథి, ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌లాల్‌పటేల్, సంయుక్త కార్యదర్శి జగ్గాపు రాజేష్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, అరిసెట్టి పరమేష్, సహాయ కోశాధికారులు పి.బంగార్రాజు, అమిత్, జి.పటేల్, సిఆర్.దేవాసిస్ తదితరులు పాల్గొన్నారు.

'అమర్‌నాథ్‌కు గుణపాఠం'

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : పవన్ కల్యాణ్ దత్తపుత్రుడని, ప్యాకేజీకి అమ్ముడు పోయారంటూ అదే పనిగా తప్పుడు ఆరోపణలు చేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తన వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలని, లేకుంటే జనసేన కార్యకర్తల నుంచి తగిన గుణపాఠం తప్పదని ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పందిరి శివప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. మంత్రి అమర్‌నాథ్ అనుచిత వాఖ్యలపై బుధవారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జనసేన ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కందుకూరు, గుంటూరు సభలలో ప్రభుత్వ వైఫల్యం వల్లే 11 మంది చనిపోయారని, ఆ విషయాన్ని దారి మళ్ళించడానికే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

అరకు రైల్వే స్టేషన్‌లో ఎజిఎం తనిఖీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఎజిఎం శరద్‌కుమార్ శ్రీవాస్తవ బుధవారం అరకు రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని క్యాటరింగ్ స్టాల్స్, రెస్ట్‌హౌస్, వెయిటింగ్ హాల్స్, డార్మిటరీ తదితరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట సీనియర్ డివిజనల్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్ దీప్తాన్సు శర్మ, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రభాత్ సింగ్ పాల్గొన్నారు.

పివి చలపతిరావుకు నివాళి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : శాసనమండలి మాజీ సభ్యులు పివి చలపతిరావుకు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ వైసిపి అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు నివాళులర్పించారు. పిఠాపురం కాలనీలోని చలపతిరావు స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను, కుమారుడు ఎమ్మెల్సీ మాధవ్‌ను పరామర్శించారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
E.P. 36/2021 in O.S. 899/2016
Between :
Pandiri Divya ...Decree Holder
And
Pampana Rambabu ...Judgment Debtor

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు వడ్డీ, ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది. **23-01-2023న ఉ॥గం॥10.30 ని॥ల** నుండి **సా॥గం॥5.00** మధ్య సమయంలో వేలంవేయుటకు పై శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలంపాటలో పాల్గొ నదలచిన ఆసక్తిగలవారు పై తేదిన శ్రీ కోర్టువారి ఎదుట ఉ॥గం॥10.30ని॥ లకు హాజరుకావలె ననియు ఇందుమూలంగా యావన్మందికీ తెలియ జేయడమైనది.

SCHEDULE OF PROPERTY

Ground floor R.C.C. house bearing D.No.19-9-5, consisting around 300 Sft and first floor consisting around 180 Sft in extent of 34 Sq.yds or 28.43 Sq.mts of T.S.No.653 Asst No.10000050091 Mandavari Veedhi Maharanipeta Ward, Visakhapatnam and bounded as follows: **East:** Wall of K.G.H, **South:** Bammi Kesava Rao and Satyavathi Part sold by defendant, **West:** Muncipal Lane, **North:** House of Gidituri Annapurna.

DHR Value : Rs. 8,00,000/-
Amin Value : Rs.18,50,000/-
J.Dr Value : Not furnished

M.K.S. ASSOCIATES
M.S. VENKATESH, M.K. SRINIVAS & M. KAUSHIK, Advocates
Visakhapatnam. **Cell: 9866668494.**

ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ప్రత్యేక రైళ్లు నడపాలని రైల్వే నిర్ణయించింది

07611 కాచిగూడ-శ్రీకాకుళం రోడ్ వన్ వే ప్రత్యేక రైలు జనవరి 10న సాయంత్రం 18.55 గంటలకు కాచిగూడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు దువ్వాడ, 9.00 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది.

07612 శ్రీకాకుళం రోడ్-వికారాబాద్ వన్ వే ప్రత్యేక రైలు జనవరి 11న మధ్యాహ్నం 15.00 గంటలకు శ్రీకాకుళం రోడ్‌లో బయలుదేరి సాయంత్రం 17.10 గంటలకు దువ్వాడ, మరుసటి రోజు ఉదయం 7.50 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది.

07613 వికారాబాద్-శ్రీకాకుళం రోడ్ వన్ వే ప్రత్యేక రైలు జనవరి 12న సాయంత్రం 16.00 గంటలకు వికారాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు దువ్వాడ, 9.00 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది.

07614 శ్రీకాకుళం రోడ్-కాచిగూడ వన్ వే ప్రత్యేక రైలు జనవరి 13న మధ్యాహ్నం 15.00 గంటలకు శ్రీకాకుళం రోడ్‌లో బయలుదేరి సాయంత్రం 17.20 గంటలకు దువ్వాడ చేరుకుని, మరుసటి రోజు ఉదయం 5.50 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

12న రణస్థలంలో యువశక్తి సభ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : వివేకానంద జయంతిని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరుతో జనసేన పార్టీ ఆధ్వర్యాన ఈ నెల 12న యువశక్తి సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పిఎసి సభ్యులు కోన తాతారావు తెలిపారు. రాష్ట్రంలో యువత ఉపాధి, విద్యా అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలసలు పోతున్నారని, ఇందుకు గల కారణాలు ఏమిటి? వీటిని ఎలా అరికట్టాలి అనే అంశంపై సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. సభకు హాజరయ్యే యువకులతో తమ అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యనారాయణ, తమ్మిరెడ్డి శివశంకరరావు, కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, గడసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE MACT-CUM-CHIEF JUDGE: CITY CIVIL COURTS AT:: HYDERABAD
M.V.O.P 2319 OF 2021
Between:
Nadimpalli Varalakshmi & Others, ...Petitioners
And
Polina Ram Maoj S/o.P.Dasarada Rama Krishna, Aged: Major, Occ:Owner -cum-Driver of the crime vehicle, R/o Flat No.07, 1st Floor, CRS, Verappareddy LYT, Martihalli, Bangalore (As per RC), R/o#31-2920/1, Sivalayam Street, Vadlapudi, Visakhapatnam (Asper DL) & Another ....Respondents

NOTICE

Please take notice that above OP has filed by the petitioner to claim compensation u/sec 166 of M.V.Act 1988, and Rule 455 of APMV rules 1989 r/w 104© of M.V.Act 1988, against you and court had issued summons to may times, but it could not served to you so the above Hon'ble Court ordered to substitute the service of summons through the paper publication, You need appear in person or through pleader before the above Hon'ble Court and the above posted on dated 03-02-2023 at 10.30 am for Appearance. If fail to appear on the above said date and time the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
M/s M.YADAIAH GOUD
M.RAMAKRISHNA GOUD
Advocates
Office at flat No.201, J.D.Residency, Shamshabad, Municipal, Rangareddy Dist. Telangana State 501218, Cell : 09963632535

క్షీరాబ్ధి యోగా సెంటర్ ప్రారంభం

మాట్లాడుతున్న మిజోరం గవర్నర్ హరిబాబు

ప్రజాశక్తి -మాధవధార : యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంద మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. బుధవారం 50వ వార్డు తెన్నేటినగర్‌లో క్షీరాబ్ధి యోగ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాతో అనారోగ్య సమస్యలు దూరమవ్వ డమే కాకుండా మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్‌రాజు, సనపల రామకృష్ణ, కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, ఆర్ వెంకటరమణ, యోగ సెంటర్ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ, శ్రీలక్ష్మి, చాతుర్య పాల్గొన్నారు.

బ్రెయిలీకి ఘననివాళి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కెవి బాలామణి మాట్లాడుతూ, తనుకున్న వైకల్యాన్ని జయించడంతో పాటు అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, అక్షర ప్రదాత అని కొనియాడారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టి కె.జియకుమారి, మోడల్ స్కూల్ హెచ్‌ఎం వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక పాఠశాలలో ఐఇఆర్‌టిలు కె.శ్రీనివాసరావు, నాగమణి ఆధ్వర్యంలో బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగ విద్యార్థులు పాల్గొని, బ్రెయిలీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గీతం రిటైర్డు ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి -మధురవాడ : గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంలో పలు ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు సంచార దంత వైద్యశాల రథసారధిగా 36ఏళ్ళ సేవలందించి, ఉద్యోగ విరమణ చేసిన గుత్తుల శాంతారామ్‌ను ఘనంగా సత్కరించారు. బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభలో జి.శాంతారామ్ దంపతులను దంత వైద్య కళాశాల వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రభాకర్, ఎంపిపి. రామారావు, దంత వైద్య కళాశాల వైద్యులు, సిబ్బంది, అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -కంచరపాలెం : మెజార్టీ రోడ్డు ప్రమాదాలకు అతి వేగమే కారణమని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ళ అప్పారావు అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలలో భాగంగా ప్రజలను చైతన్యపరిచేందుకు కంచరపాలెం బర్మా జంక్షన్, బిర్లా జంక్షన్, ఎన్ఏడి, పాలిటెక్నిక్ కాలేజి హాస్టల్ ప్రాంతాల్లో దృశ్యశ్రవణ వాహనం ద్వారా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని సిఐ కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు పాపారావు, అన్వర్ ఉల్ హక్, కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

ముదపాక దళిత నిర్వాసితులపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పెందుర్తి : తమకు పరిహారం ఇవ్వకుండా జగనన్న కాలనీలో చేపడుతున్న పనులను బుధవారం ముదపాకకు చెందిన దళిత నిర్వాసితులు అడ్డుకున్నారు. దీనిపై ఏడుగురు నిర్వాసితులపై స్థానిక తహశీల్దార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎసిపి స్పందించి, పనులను అడ్డుకున్న నిర్వాసితులను పిలిచి, పనులను అడ్డుకోవడంపై మందలించారు. తమకు పరిహారం ఇవ్వకుండా పనులు చేపడుతున్నారని, దీనిపై ఇప్పటికే తాము కోర్టుకు వెళ్లామని, కోర్టులో కేసు ఉంటుండగా ఎలా పనులు చేస్తారని విన్నవించారు. దీనిపై ఎసిపి స్పందిస్తూ కోర్టు పరిధిలో ఉన్న భూమిలో ఎటువంటి పనులు, మిగిలిన చోట చేసిన పనులను అడ్డుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించడం విశేషం. కాగా ముదపాకలో జగనన్న కాలనీకి తమ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చామని, ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని నిర్వాసిత రైతు నీలాపు రమణ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్లకు విన్నవించామని, ఎవరూ స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించామని అంటున్నారు.

పనులను అడ్డుకుంటున్న నిర్వాసిత రైతులు

వేతన ఒప్పందంపై స్టీల్ ఉన్నత యాజమాన్యం స్పందించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్ కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలుపై ఉక్కు ఉన్నత యాజమాన్యం తక్షణ స్పందించాలని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటీ దాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్టీల్ సిఐటియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌జెసిఎస్ సమావేశంలో కుదిరిన ఒప్పందం మేరకు సెయిల్ యాజమాన్యం నూతన వేతనాలు అమలు చేసినా, విశాఖ స్టీల్‌ప్లాంట్ అమలు చేయలేదన్నారు. దీనిపై స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జనవరి 31న సమ్మె నోటీసును అందజేశామని గుర్తు చేశారు. సమ్మె విరమించుకోమని స్వయంగా కోరిన స్టీల్ సిఎండి అతుల్‌భట్, ఫిబ్రవరిలో జరిగే బోర్డు మీటింగ్‌లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. దానికి అనుగుణంగానే బోర్డు సమావేశాన్ని నిర్వహించి, సభ్యుల ఆమోదంతో మే 20న స్టీల్ మంత్రిత్వ శాఖ, కార్యదర్శికి పంపామన్నారు. దీనిపై ఆర్‌టిఐ ద్వారా వివరాలు కోరితే విరుద్ధమైన జవాబువచ్చిందన్నారు. తమ యూనియన్, నాయకత్వంపై కార్మికులకున్న విశ్వాసాన్ని, నిజాయితీని, పోరాట నిబద్ధతను ప్రశ్నించే విధంగా ఈ చర్య ఉందని మండిపడ్డారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హెచ్చరించారు. ఇదే సమయంలో గుర్తింపు యూనియన్, ఐఎన్‌టియుసి తమకు ఇష్టానుసారం ప్రకటనలు చేస్తే సహించేది లేదన్నారు. స్టీల్ ఉన్నత యాజమాన్యం తక్షణం స్పందించి తగు చర్యలు చేపట్టాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు గంగాధర్, టీవీ కే రాజు, బి ఎన్ మధుసూదన్, భానుమూర్తి, వి ప్రసాద్ పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.1.83కోట్లు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానానికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఇన్‌ఛార్జి ఇఒ వి.త్రినాధరావు పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. రూ.1,83,09154నగదుతోపాటు 143.20 గ్రాముల బంగారం, 10.040 కిలోల వెండి, వివిధ దేశాల కరెన్సీ నోట్లు లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ

సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాసయాదవ్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ సిరిపురపు కనకరాజు వారిని ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి ప్రసాదాన్ని అందజేశారు.

ఆలయ అభివృద్ధిపై చర్చ

సింహాచలం: సింహాచల దేవస్థానంలో అభివృద్ధి పనులపై దేవస్థానం ఇఒ విత్రినాథరావుతో ట్రస్ట్ బోర్డు సభ్యులు చర్చించారు. సుదూర ప్రాంతాలను వస్తున్న భక్తులు నేరుగా సింహాచలం చేరుకునేందుకు వీలుగా ముఖ్యమైన కూడలిలో స్వామి ప్రధాన ద్వారాలు ఏర్పాటు చేయాలని, ప్రహ్లాదపురంలోని కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తేవాలని కోరారు. దేవాదాయ శాఖ ఉద్యోగ సంఘం నాయకులు హరిరాజు సిబ్బంది పాల్గొన్నారు.

55 మంది గీతం విద్యార్థులకు హెటిరో ఉద్యోగాలు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ ఔషధ పరిశ్రమ హెటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 55మంది విద్యార్థులకు ఉద్యోగాలు సాధించారనిగీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్. వంశీకిరణ్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, ఆర్గానిక్, ఎనలిటికల్ కెమిస్ట్రీ ఫైనలియర్ విద్యార్థులు 50మంది, అలాగే ఐదుగురు బి.ఫార్మసీ విద్యార్థులు హెటిరో సంస్థలో క్వాలిటి ఎనలిస్ట్, క్వాలిటీ కంట్రోలర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. నమూనా ఇంటర్వ్యూలు, నిరంతర శిక్షణ గీతం విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ఎంపిక కావడానికి దోహద పడ్డాయని కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సీనియర్ మేనేజర్ ప్రభ మహంతి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలకుమార్, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డాక్టర్ రామారావు, సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, కెమిస్ట్రీ హెడ్ అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు అభినందించారు.

పలుచోట్ల కేలండర్ల ఆవిష్కరణ

మానవ హక్కుల సంఘం కేలండర్ ఆవిష్కరిస్తున్న నరసింహారావు

ప్రజాశక్తి -మాధవధార అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జివిఎల్ మాట్లాడుతూ, మానవ హక్కులపై ప్రజల్లో అవగాహనకు అంతర్జాతీయ మానవ హక్కులసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహనరావు సంస్థ తరపున చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.రవీంద్రభరత్, ఉపాధ్యక్షులు టి.పద్మజ, ఆదపాక ప్రకాశరావు, రాష్ట్ర కార్యదర్శి వి. నాగ కృష్ణారావు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి మల్లేశ్వరరావు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దమయంతి, జిల్లా కార్యదర్శి ఉషా పాల్గొన్నారు.

సీతమ్మధార : బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం 2023 వార్షిక కేలండర్‌ను సంస్థ ప్రతినిధి బికె.రామేశ్వరి ఆధ్వర్యంలో జివిఎంసి అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాస్, రోటరీ అధ్యక్షులు శర్మ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు,ఆర్ నాగరాజు పట్నాయక్, స్పోర్ట్స్ జర్నలిస్టులు అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకర్‌బాబు ఆవిష్కరించారు. జర్నలిస్టులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఫోరం సభ్యులు ఈశ్వరరావు, గిరిబాబు, ఎంఎస్ఆర్ ప్రసాద్, వరలక్ష్మి, దివాకర్, డేవిడ్ పాల్గొన్నారు

మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైన దుర్గాలమ్మ ఆలయం 2023 నూతన సంవత్సర కేలండర్‌ను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. కేలండర్‌లో దుర్గాలమ్మ ఉత్సావాలకు సంబంధించిన వివరాలు పేర్కొనడం బాగుందని ముత్తంశెట్టి అన్నారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కష్ణమూర్తి పాత్రుడు, దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతా రావు, ఆలయ కమిటీ సభ్యులు పిళ్లా వెంకట రమణ, పిళ్లా మోహన్, శివకృష్ణ, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, బోగవిల్లి నాని పాల్గొన్నారు

'దుర్గాలమ్మ' కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

నేరాలు ఘోరాలు

ఆటో, బైక్‌ను ఢీకొట్టిన కారు

ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -కరాస: జివిఎంసి 52వ వార్డు కరాస బిఆర్‌టిఎస్ రహదారిలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎన్ఎడి నుంచి మర్రిపాలెం వెళ్తున్న కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనంతో పాటు ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకిస్టుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఎయిర్‌పోర్ట్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి నేత'దామా' భూకబ్జాలపై టిడిపి నేతల ఆందోళన

ప్రజాశక్తి -గాజువాక : 86వ వార్డులో సర్వేనెంబర్ 47లో గెడ్డ స్థలాన్ని వైసిపి నేత దామా సుబ్బారావు భూకబ్జాకు పాల్పడుతున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. బుధవారం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కబ్జా స్థలంలో ఆ పార్టీ నేతలు ధర్నా నిర్వహించారు. దామా కబ్జా కోరల నుంచి భూమిని పరిరక్షించాలని నినాదాలు చేశారు. 1అంతకుముందు టిడిపి నేతలు నల్లూరి సూర్యనారాయణ, ప్రసాదుల శ్రీనివాస్, ఆ పార్టీ కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాసరావు తదితరులు విలేకర్లతో మాట్లాడుతూ, సర్వేనెంబర్‌లోని గెడ్డ స్థలంలో ముందుగా కంటైనర్ పెట్టి కబ్జాకు స్కెచ్ వేశారని, దీనిపై స్థానిక తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం దారుణమన్నారు. వార్డులో దామా చేస్తున్న అవినీతి, అక్రమాలకు అంతూపొంతూ లేకుండా ఉందని ఆరోపించారు. వార్డు పరిధిలో ఎవరైనా ఇళ్లు నిర్మిస్తే, దామా సుబ్బారావుతోపాటు టిడిపి నుంచి గెలిచి వైసిపికి వలస వెళ్లిన లేళ్ల కోటేశ్వరరావుకు డబ్బులు ఇవ్వాల్సిందేనని, లేకుంటే ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వార్డు పరిధిలో జరుగుతున్న అక్రమాలపై టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ జరిపించి, కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిడిపి కార్పొరేటర్ ముత్యాల నాయుడు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కమిషనర్‌గా బొడ్డేపల్లి రాము బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. రెండో జోన్‌లో కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా భీమిలిలో రెండున్నరేళ్లకు పైగా జెడ్‌సిగా బాధ్యతలు నిర్వర్తించిన ఎస్.వెంకటరమణ అనకాపల్లి, ఏడవజోన్‌కు బదిలీ అయ్యారు.

పిఎం పాలెం :జివిఎంసి జోన్-2 కమిషనర్‌గా కె.కనకమాలక్ష్మి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జోన్ నుంచి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా స్థానిక జోనల్ కార్యాలయం సిబ్బంది స్వాగతించి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.. కార్యక్రమంలో జోన్ 2 అసిస్టెంట్ కమిషనర్ పి. రమేష్, సూపరింటెండెంట్ అప్పలరాజు, వాటర్ వర్క్స్ డిఇ శ్రీహరి, ఆర్ఐలు ఎం.రాజు, బి.రమేష్, బి.ప్రదీప్, ఎపిడి గంగాధర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై సేవలందించాలి

ప్రజాశక్తి -కంచరపాలెం : వార్డు, సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై సేవలందించాలని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు అన్నారు .బుధవారం 49వ వార్డు ఎన్ఆర్‌నగర్, పరిసర మురికివాడల్లో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎన్ఎస్ఆర్ నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎన్. రవికుమార్, ఐ. రవికుమార్, రాయుడు శ్రీను, నూకరాజు, ఢిల్లీరావు, ఆదిరెడ్డి శ్రీను, కమల కుమారి, చంద్రశేఖర్, పావని, రామకృష్ణ, ప్రశాంత్, రాజేష్, నాగరాజు, శ్రీరాములు, బైపీ, బి.శంకర్, మున్నా, బి.నాయుడు, చిరంజీవి, రామిరెడ్డి, షేక్ బాబ్జి, గురువోజీ, వెంకటేష్ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-పెందుర్తి : ఒకరి కష్టాల్లో మరొకరు చేదోడువాదోడుగా, సమిష్టిగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు ఎ.మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం 94వ వార్డు వేపగుంటలో నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ, సంఘ భవనానికి ప్రజాప్రతినిధులను కలిసి విన్నవిద్దామన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీను, తాతబాబు, కృష్ణ, రాంబాబు, క్రాంతి పాల్గొన్నారు.

నిషేధం జిఒపై టిడిపి నిరసన

జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి తగరపువలస : రాష్ట్రంలో రోడ్లపై సభలు, ర్యాలీలను నిషేధిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన జిఒ1కి వ్యతిరేకంగా టిడిపి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక జంక్షన్‌లో నిరసన చేపట్టారు.. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పార్టీ మండల అధ్యక్షులు డిఎన్ రాజు,ి 1,2 వార్డుల అధ్యక్షులు టి సూరిబాబు, బడిగింటి నీలకంఠం, నగర కార్యదర్శి పిట్టా సురేష్, వానపల్లి సత్య, తదితరులు మాట్లాడుతూ, రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాసి త్రినాథకుమార్, ఎంవి గురుమూర్తి, కొక్కిరి అప్పన్న, గిడుతూరి శ్రీను పాల్గొన్నారు. అనంతరం జిఒ కాపీలను దగ్ధం చేశారు.

సప్దర్ హష్మికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న అరుణ్‌జీ, చిన్నారులు

ప్రజాశక్తి -కరాస: ప్రజా కళాకారుడు, ప్రజా కళా రూపాల సృష్టికర్త, వీధి నాటిక వైతాళికుడు సప్దర్ హష్మి వర్ధంతిని పురస్కరించుకుని ఎన్ఎడి హష్మి భవనం, ప్రజానాట్యమండలి నగర కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు అరుణ్‌జీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హష్మీ గొప్పతనాన్ని వివరించారు. దేశ ఆర్థిక పరిస్థితులలు, ధరల నియంత్రణ, ఇతర ప్రజా సమస్యలపై తన రచనలు, ప్రదర్శనలతో జనాలను చైతన్యపరిచే వారన్నారు. కార్యక్రమంలో నత్య కళాకారులు పద్మ. రాగిణి, ప్రజానాట్యమండలి చిన్నారులు పాల్గొన్నారు

మిస్సయిన వేతనాలు వెంటనే చెల్లించాలి

ఎంహెచ్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న అప్పారావు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి పారిశుధ్య కార్మికుల మిస్సింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గొలగాన అప్పారావు కోరారు. ఈ మేరకు ఎఎంహెచ్ఒ డాక్టర్ కిరణ్‌కు బుధవారం వినితిపత్రం అందజేశారు.. జోన్ పరిధిలో 60 మంది కార్మికుల జీతాలు మిస్ అయ్యాయని, నెలలు గడుస్తున్నా, వారి జీతాలు చెల్లింపునకు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే మిస్సయిన జీతాలు చెల్లించాలని కోరారు.

ఒబిసి గుర్తింపు ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఉక్కునగరం :ఈ నెల 7న స్టీల్‌ప్లాంట్ ఒబిసి అసోసియేషన్ గుర్తింపు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్టీల్‌ప్లాంట్ జిఎం హెచ్‌జె.వి.రావు తెలిపారు. ప్లాంట్‌లోని క్యూఎటిడి భవనంలో నిర్వహించే ఎన్నికలకు ఇప్పటివరకు 2958 మంది ఒబిసి సభ్యులుగా నమోదయ్యారన్నారు. అదేరోజు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల నిర్వహించి, సాయంత్రం ఏడు గంటల తర్వాత కౌంటింగ్ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. స్టీల్‌ప్లాంట్ లోపల మూడు ప్యానెళ్ల అభ్యర్థులు ప్రచారం చేపట్టారు.

చీమలాపల్లిలో తాగునీటికి కటకట

పూడుకుపోయిన పైపులైన్లు
పట్టించుకోని అధికారులు
15రోజులుగా ప్రజల అవస్థలు

రోజుకో ట్యాంకర్‌లో నీటి సరఫరా చేస్తున్న జివిఎంసి

ప్రజాశక్తి -పెందుర్తి : 95వ వార్డు చీమలాపల్లి పైపులైన్లులో మట్టి దూరడంతో 15 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుమార్లు సంబంధిత మంచినీటి సరఫరా అధికారికి ఫోన్ చేయగా ఒక ట్యాంకునీటిని మాత్రమే పంపిస్తున్నారని, ఇంటికో బిందెతో సరిపెట్టుకోవాలని సూచిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

తాగునీరు, వంట, ఇతర అవసరాలను బిందెడు నీరు ఎటు సరిపోతాయని స్థానికులు అసహన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి తెలియజేసినా స్పందించలేదని మహిళలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జవిఎంసి అధికారులు, నేతలు స్పందించి, తక్షణమే తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు..

15 రోజులుగా తాగునీటికి అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. జివిఎంసి నుంచి ఒక్క ట్యాంకు నీటిని పంపిస్తే అది ప్రజల అవసరాలకు ఎటూ సరిపోదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి

రవణమ్మ, స్థానిక మహిళ, చీమలాపల్లి

7న ఉత్తరాంధ్ర సమస్యలపై చర్చావేదిక

ప్రజాశక్తి- సీతమ్మధార : 'ఉత్తరాంధ్ర సమస్యలు, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల' పై ఉత్తరాంధ్ర చర్చావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉదయం 10గంటలకు విశాఖ దసపల్లా హోటల్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర చర్చావేదిక కోకన్వీనర్ భీశెట్టి బాబ్జీ తెలిపారు. ఈ సదస్సుకు అధికార వైసిపితోసహా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను, ఉత్తరాంధ్ర మేధావులను ఆహ్వానించినట్లు తెలిపారు.సదస్సులో ముఖ్య అతిధులుగా లోకసత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు అయ్యన్న పాత్రుడు, జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ వైస్‌ఛాన్సలర్, ఉత్తరాంధ్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కెస్.చలం తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరూ సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ

సీతమ్మధారలో పింఛన్లు పంపిణీ చేస్తున్న కెకె.రాజు



పద్మనాభంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి - సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అన్నివార్డుల్లో కొత్తగా మంజూరైన 629 పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోనల్ కమిషనర్లు ఆర్‌జివి కృష్ణ,విజయ లక్ష్మి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ పాల్గొన్నారు.

ఆరిలోవ : 12వ వార్డులో నూతనంగా మంజూరైన 61 సామాజిక ఫించన్లను బుధవారం లబ్దిదారులకు అందజేసారు. వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆరిలోవ కాలనీ పోలీస్‌స్టేషన్ వెనుక సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, మోహన్, అర్జున్ పాల్గొన్నారు.

పద్మనాభం :పింఛను వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పాండ్రంగిలో కొత్తగా పింఛన్లు మంజూరైన 257మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వాటిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, నాయుకులు బంగార్రుడు, ఈశ్వరరావు, అప్పలనాయుడు, కోరాడ లక్షణరావు పాల్గొన్నారు.

మద్దిలో ఎంపిపి కె.రాంబాబు ఇంటి వద్ద నిర్వహించిన పింఛన్ల పంపిణీలో విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొని, కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. తన కుమారుడి వివాహ ఆహ్వానపత్రికను ఎంపిపి రాంబాబుకు ఇచ్చేందుకు మద్ది వచ్చిన సందర్భంగా పింఛన్ల పంపిణీలో ఎంపి సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలు, వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎంతో పనిఒత్తిడి ఉన్నప్పటికీ కొంత సమయం క్రీడలు, వ్యాయామం, ధ్యానానికి కేటాయించాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జివిఎంసి అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పోర్టు స్టేడియంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహిస్తున్న ఇండోర్ పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి పాటుపడుతున్న జర్నలిస్టులు క్రమం తప్పకుండా క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అధ్యక్షులు సుఖీభవ శర్మ మాట్లాడుతూ సమాజానికి ప్రతిఒక్కరూ ఏదో ఒక రూపంలో సేవలు అందించాలన్నారు. ఆ దిశగా పాటుపడుతున్న జర్నలిస్టులను ప్రత్యేకంగా ప్రశంసలు అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పది రోజులు పాటు జర్నలిస్టుల క్రీడలను నిర్వహించనున్నట్లు చెప్పారు. గురువారం నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభమౌతాయన్నారు కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ తదితరులు విజెఎఫ్ సభ్యులకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. బుధవారం రెండో రోజు షటిల్ బ్యాడ్మింటన్, కేరమ్స్, చెస్, టేన్ని కాయట్ పోటీలు నిర్వహించారు.

మెరుగైన వసతులు కల్పనే లక్ష్యం

బోరు ప్రారంభిస్తున్న ఆలీ

ప్రజాశక్తి - కంచరపాలెం: ప్రజలకు మెరుగైన వసతులు కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ అన్నారు. బుధవారం వార్డు పరిధిలోని శివనగర్, నరేంద్ర నగర్ ప్రాంతాల్లో జివిఎంసి నిధులతో నిర్మించిన మంచి నీటి బోర్లను ప్రారంభించారు. రానున్న వేసవిలో వార్డు పరిధిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానన్నారు. టిడ్కో ఇళ్లు మంజూరుకాని లబ్ధిదారులకు వారి చెల్లించిన డిపాజిట్ చెక్కులను వాపసు చేశారు.

సిఐటియు రాష్ట్ర కమిటీకి అభినందన

ప్రజాశక్తి- గాజువాక : భీమవరంలో జరిగిన సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల్లో నూతన కమిటీ అధ్యక్షులుగా ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ నరసింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె మూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై భెల్ సిఐటియు నేతలు హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్రంలో సిఐటియు అభివృద్ధిపథంలో పయనిస్తుందని, కార్మిక కర్షక, బడుగు బలహీనవర్గాల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్తారని భెల్ సిఐటియు తరపున ఆకాంక్షించారు. నూతన కమిటీకి అభినందనలు తెలిపిన వారిలో జిటిపి ప్రకాష్, కె.విజయకుమార్, ఎస్ జగన్నాధరావు, కేశ్య, జి చిన్నబాబు, భోగేష్, ఆర్ జనార్ధనరావు ఉన్నారు.

సమస్యల వినతులు అందజేత

ఎమ్మెల్యేకు వినతులు అందజేస్తున్న కార్పొరేటర్ రామలక్ష్మి

ప్రజాశక్తి - ఆరిలోవ :కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో 10వ వార్డులో నిర్వహించిన ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో స్థానికుల నుంచి వచ్చిన సమస్యల వినతులను బుధవారం ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణబాబుకు ఆమె అందజేసారు. కార్యక్రమంలో బాగంగా వార్డు టిడపి నేతలు వార్డు పరిధిలోని 2,200 కుటుంబాలను కలిసి, వారి నుంచి స్వీకరించిన సర్వే పత్రాలను ఎమ్మెల్యేకు అందజేసారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి మద్దిల రాజశేఖర్, అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కేత సత్యనారాయణ, మద్దిల రాజేష్ పాల్గొన్నారు.

కొండవాలు ప్రాంతాల్లో 'ఇదేం ఖర్మ...'

ప్రజాశక్తి - ఆరిలోవ : తొమ్మిదవ వార్డుకొండవాలు ప్రాంతాలైన హనుమంతువాక, సంజయ్‌గాంధీ కాలనీల్లో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద ఆధ్వర్యంలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దేవస్థానం భూసమస్య, ఇంటి పన్నులు పెంచడం, విద్యుత్, నిత్యావసర సరుకుల ధరలు పెరగడం, చెత్త పన్ను విధింపు తదితర సమస్యలను టిడిపి నేతల దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. వైసిపి అరాచకపాలనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి రాజు, బాదరు బాలరాజు, ఒమ్మి పోలారావు, గాడి సత్యం పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న టిడిపి నేతలు

ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

రోడ్లపై ర్యాలీలు, సభలు 'నిషేధం' అప్రజాస్వామికం

అఖిలపక్ష ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

మాట్లాడుతున్న బాలకృష్ణ, చిత్రంలో వివిధ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

రోడ్లపై ర్యాలీలు, ప్రదర్శన, సభలు నిర్వహించరాదని రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి తెచ్చిన జీవో 1 అప్రజాస్వామికమని, దానిని తక్షణమే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో బుధవారం అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముదనష్టపు పాలన వల్ల ప్రజా సమస్యలు పెరిగాయని, వాటిని పరిష్కరించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్న ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలను బెదిరించి నియంతృత్వ ధోరణితో ప్రజా ఉద్యమాలను నిర్వీర్యం చేసేందుకు ఈ జీవో తెచ్చారని విమర్శించారు. సిఐటియు నాయకులు బి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలపై పోరాటం చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఏఐటియుసి నాయకులు వైఎన్ భద్రం, రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, టిఎన్‌టియుసి నాయకులు బుద్ధ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సభలు సమావేశాలు నిర్వహించుకునే హక్కును ఉపయోగించుకునే జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన సంగతి మరిచిపోరాదని హితవుపలికారు. జీవో 1ని రద్దు చేయకుంటే ప్రజాస్వామ్య పరిరక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమించాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కె.ఈశ్వరరావు, కార్యాలయ కార్యదర్శి ఎ.రాజు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి బి నూక అప్పారావు, కౌలు రైతు సంఘం నాయకులు, పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవో 1ను ఉపసంహరించుకోవాలి : సిఐటియు

పరవాడ : రాష్ట్రంలో రోడ్ షోలు ర్యాలీలు సభలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ జీవో తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే పెనుముప్పు అన్నారు. కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర హక్కు సంఘాలు, న్యాయ వాదులు ప్రజలు ఈ జిఒను వ్యతిరేకించాలని గనిశెట్టి విజ్ఞప్తి చేశారు.

జిఒ 1ని రద్దు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి

రోడ్ షోలు, సభలు, ర్యాలీలు రోడ్లపై నిర్వహించరాదంటూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని తక్షణమే ఉప సంహరించుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయాలను చెప్పుకోవడంపై ఆంక్షలు విధించడం అప్రజాస్వామికమన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి రోడ్ షోలు, ర్యాలీలు సభలు, పాదయాత్రలు వంటివి రహదారులపై చేయలేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ నిరసనలు తెలియజేయకుండా ఇటువంటి జీవోలు విడుదల చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రతిపక్షాలు, ప్రజాతంత్ర వాదుల నోరునొక్కే ఈ దుర్మార్గపు అనాలోచిత నిర్ణయాన్ని ప్రజాతంత్ర వాదులు, రాజకీయ పక్షాలు, పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే : టిడిపి

పరవాడ: అప్రజాస్వామికమైన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను జారీ చేసిందని ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు ప్రజల నుంచి అశేషమైన ప్రజాదరణ వస్తుండడంతో చూసి ఓర్చుకోలేకే ఈ జీవో తెచ్చిందని విమర్శించారు.

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు బుధవారం స్థానిక హార్డింగ్ రెస్ట్ హౌస్ వద్ద స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్డింగ్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో రూ.5 కోట్లతో విశ్వభారతి సంస్కృత విభాగానికి చెందిన హాలును ఏర్పాటు చేస్తామన్నారు. ఆధ్యాత్మికత సంగీతాలకు ఆలవాలమైన చోడవరానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో కోనసీమ జిల్లా ఏడిద గ్రామం నాదస్వర కచేరి, స్థానిక గాయకులిచే గాత్ర కచేరి, విజయరామరాజుపేట కోలాట బృందంచే కోలాటం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌జి.శర్మ త్యాగరాజ సంగీత పాఠశాల ట్రస్ట్ నిర్వాహకులు రాయవరపు నానాజీ, ఎంపిపి గాడి కాసు, స్థానిక సర్పంచ్ బండి శ్రీను, కమిటీ సభ్యులు టీవీ రమణ, రాంబాబు, పుల్లేటి సతీష్, దేవరపల్లి సత్య, మూడేళ్ల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందజేస్తున్నట్లు మండలంలోని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు అన్నారు. బుధవారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనుల నివేదికలు, ఇకపై చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొరుపోలు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎర్ర పాత్రుడు, సచివాలయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ సందు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న సర్పంచ్ దొరబాబు

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ హేమంత్

డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ముద్రించిన 2023 క్యాలెండర్, డైరీలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ బుధవారం ఆవిష్కరించారు. డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎంఎస్ శంకర్రావు, కార్యదర్శి గీతారాణి, కోశాధికారి ఎస్ ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత, గిరిజనుల సంక్షేమ పథకాలకు మంగళం : వెంకన్న

ప్రజాశక్తి - దేవరపల్లి : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల, గిరిజనుల సంక్షేమ పథకాలకు, స్కీములకు మంగళం పాడారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న విమర్శించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పెట్టిన సంక్షేమ పథకాలు, స్కీములను సైతం జగన్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో, వైద్యశాలలలో, విద్యాలయాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ శానిటరీ వర్కర్లకు సంవత్సరాల తరబడి జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. మైనారిటీల షాదీ ముబారక్ స్కీములు రద్దు చేయడమే కాక డైరెక్ట్ బ్యాంక్ లోన్లు నిలుపుదల చేశారని పేర్కొన్నారు. అభ్యర్థులు లేరని సాకుతో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను జనరల్ కేటగిరికి మార్చడం దుర్మార్గమన్నారు. గడిచిన ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సీట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కట్టబెట్టింది దళితులు గిరిజనులేనని గుర్తుచేశారు. వెంటనే దళిత గిరిజనుల సంక్షేమ పథకాలు, స్కీములు కొనసాగించాలని కోరారు.

నూతన విద్యా విధానంతో పలు సమస్యలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పావని

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పావని

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చిన నూతన విద్యా విధానంతో విద్యారంగంలో అనేక సమస్యలు తెరపైకి వచ్చాయని, విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీపురుపల్లి పావని అన్నారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. నూతన విద్యా విధానం పర్యవసానాలు, భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. విద్యా రంగ సమస్యల పరిష్కరించుకోవడానికి విద్యార్థులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ నాగ రమణ, జిల్లా నాయకులు మామిడి రమణ, బాబ్జి, బాలాజీ, గీతాకృష్ణ, విద్యార్థినుల కన్వీనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు

సిహెచ్‌సి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-కె.కోటపాడు

ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేశారన్నారు. ప్రస్తుతం 9 మంది వైద్యులు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారని, ఇందులో ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని తెలిపారు. ప్రతిరోజు చుట్టుపక్కల ఏడు మండలాల నుండి రోగులు వస్తున్నారని, ఓపి పెరుగుదల ఎక్కువగా ఉన్న దృష్ట్యా అదనపు గదుల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. జనరల్ సర్జన్ వచ్చిన వెంటనే అన్ని రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

స్త్రీ విద్యకు సావిత్రిబాయి పూలే కృషి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సావిత్రిబాయి పూలే దేశంలో మొదటిసారి కృషి చేశారని ఏపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి అన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏపి గురుకుల పాఠశాలలో భారతదేశ ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.మధు, వైస్ ప్రిన్సిపాల్ ఎ.శేఖర్, ఉపాధ్యాయులు నాగమణి, దేవి, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సర్వే వివరాలు తెలుసుకుంటున్న జెసి కల్పనాకుమారి

భూముల రీ సర్వేతో రైతులకు మేలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : భూముల రీ సర్వే మూలంగా కచ్చితమైన సరిహద్దులు గుర్తించబడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. బుధవారం ఆమె మునగపాక మండలాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రీ సర్వే ప్రాముఖ్యతను వివరించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సర్వే మూలంగా భూ వివాదాలు తగ్గుతాయన్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించి వీఆర్వోలతో మాట్లాడారు. రీ సర్వే ప్రాముఖ్యత, రెవెన్యూ సమస్యల పరిష్కారం గూర్చి పలు సూచనలు చేశారు. అన్ని భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈ పర్యటనలో తహశీల్దారు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

500 మంది పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం మంగళాపురం మాజీ సర్పంచ్ అల్లంకి వెంకట అప్పారావు, మాజీ ఎంపీటీసీ ఉమాదేవి దంపతులు నూతన గృహ ప్రవేశం సందర్భంగా 500 మంది పేదలకు దుస్తులు సమకూర్చారు. వీటిని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు చేతుల మీదుగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ అధికారంతో సంబంధం లేకుండా పేదల కోసం పనిచేస్తున్న అప్పారావు, ఉమాదేవి దంపతులను అభినందించారు. స్థానిక టిడిపి నాయకులు ధనబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులపై శిక్షణ

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : ప్రభుత్వ పథకాలను, రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతి డ్వాక్రా మహిళ చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని డిఆర్‌డిఎ పీడీ లక్ష్మీపతి సూచించారు. చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తుల తయారీపై స్థానిక వెలుగు కార్యాలయంలో నాలుగు మండలాల మహిళలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులపై మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. జీవనోపాధి నిమిత్తం ఒక్కో సభ్యురాలికి రూ.40వేలు చొప్పున రుణం అందిస్తున్నామన్నారు. సెల్ఫ్ అడిషనల్ డైరెక్టర్ సరళ మాట్లాడుతూ పిఎంఎఫ్ఎంఈ ద్వారా రాష్ట్రంలో ఆహార ఉత్పత్తుల తయారీలకు 75 59 మందికి లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ పిఎం ఎఫ్ఎంఈ సత్యనారాయణ, డిపిఎం సంజయ్, ఏరియా కోఆర్డినేటర్ ధర్మారావు, ఏపిఎం కొండమ్మ, ఎల్ హెచ్‌ఎపి యం జగన్నాథం, మరిడమ్మ తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ సిఎంకు వినతి

ప్రజాశక్తి- దేవరాపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని 108 సిబ్బంది ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగుల యూనియన్ సభ్యులు వివిఎస్.మూర్తి, ఎస్‌ఎజికెవి.ప్రసాద్, బిఎస్.నాయుడు మాట్లాడుతూ 108 ఉద్యోగులకు గతంలో ముఖ్యమంత్రి జగన్ జీతాల పెంపు, ఉద్యోగ భద్రత కొరకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. తమను వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈఎంటీలకు నెలకు రూ.30వేలు, పిఐఎల్‌ఓటీలకు నెలకు రూ.28 వేలు జీతాలు ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలని, ఈఎంటి, పిఐఎల్‌ఓటిలకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని కోరారు. జి.రామలక్ష్మి, ఎస్.మహేష్, బి.దేముడు నాయుడు, కెఎస్.నాయుడు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎంకు వినతిపత్రం ఇస్తున్న 108 సిబ్బంది

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మరిసా నాని అన్నారు. బుధవారం రాజాం రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. నీలకంఠపురం సర్పంచ్ పడాల నాగభూషణం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2060, సాధారణ రకం రూ.2040కు మద్దతు ధర ఇస్తున్నట్లు చెప్పారు. సేకరించిన ధాన్యానికి 21రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాయుడు బాబు, ఎంపీఈఓ సంతోష్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

సబ్బవరం : రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు అన్నివిధాలా సౌలభ్యంగా ఉంటుందని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండలంలోని మల్లునాయుడు పాలెం ఆర్‌బికెలో ధాన్యం కొనుగోలును బుధవారం ఆమె ప్రారంభించారు. సుమారు 332 ధాన్యం బస్తాలను 8 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దళారుల బెడద లేకుండా రైతుల నుండి నేరుగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షులు ఎస్‌టి.రామకాసు, సర్పంచ్ బోను దేముడమ్మ నాయుడు, వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఎఈఓ బాలరాజు, విఎఎ హేమలత, యర్ర నాయుడు, పిఎసిఎస్ సిబ్బంది రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న ఎంపిపి సూర్యకుమారి

పూరిల్లు దగ్ధం

రూ.40 వేలు వరకు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - కశింకోట

మండలంలోని శింగవరం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఒంటరి మహిళ అయిన కాళ్ల చిలకమ్మ పూరింటిలో నివాసముంటుంది. మంగళవారం ఆమె వేరే ఊరు వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆమె పూరింటికి మంటలు అంటుకున్నాయి. స్థానికులు చూసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే పూర్తిగా కాలిపోయింది. చిలకమ్మ బుధవారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇల్లు కాలిపోయి ఉండటం చూసి లబోదిబోమంది. ఈ ప్రమాదంలో రూ.3 వేలు నగదు, నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు వంటివి కాలిబూడిదయ్యాయి. రూ.40వేలు వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. విద్యుత్ షార్ట్ సర్క్యూటా, లేదా ఇతర కారణాల వల్ల మంటలు వ్యాపించాయో తెలియలేదు. ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని ఆమె కోరింది. ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లింది.

కాలిపోయిన ఇంటి వద్ద బాధితురాలు చిలకమ్మ

పెద్దేరు నదిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది వద్ద పెద్దేరు నదిలో బుధవారం స్నానానికి దిగి ఎర్రం శెట్టి వెంకటరమణ అనే వ్యక్తి మతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం... సమీప బంధువు ముత్యాలు అత్తయ్య ఈశ్వరమ్మ మృతి చెందడంతో ఆమె అంతిమయాత్రలో ఎర్రంశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు. దహన సంస్కారాల పూర్తయిన తర్వాత వెంకటరమణ స్నానానికని నదిలో దిగి మునిగిపోయాడు. స్థానికులు వెంటనే గాలించి బయటకి తీశారు. అప్పటికే వెంకట రమణ మృతి చెందారు. దహన సంస్కారాలకని వెళ్లిన వ్యక్తి, ఇలా మృత్యువాత పడడంతో భార్య చిలుకమ్మ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-కశింకోట : పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిసిడిఒ టి.వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని తేగాడ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఆమె పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మెటివ్-1 పరీక్షలను పరిశీలించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు ఇచ్చారు. పాఠశాల పనితీరును, పిల్లలను చదివించే విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికతో పని

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం తగిన ప్రణాళికతో పనిచేయాలని అంతర్జాతీయ వ్యక్తిత్వ వికాస నిపుణులు వివి సన్యాసిరావు అన్నారు. స్థానిక డైట్ కళాశాలలో బుధవారం వ్యక్తిత్వ వికాస కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెల్లా నరసింహం మాట్లాడుతూ లక్ష్యసాధనపై దృష్టి సాధించడం ద్వారా ఉన్నత శిఖరాలు సాధించవచ్చన్నారు. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ సన్యాసిరావును సత్కరించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి హేమంత్ కుమార్, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ మురళి, పాల్గొన్నారు.

పింఛను పునరుద్దరణకు వికలాంగుని వినతి

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట గ్రామానికి చెందిన బర్ల సింహాచలం అనే వికలాంగుడు తన పింఛన్ నిలిపివేతపై బుధవారం ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మికు ఫిర్యాదు చేశాడు. 2011లో ప్రభుత్వం జారీ చేసిన సదరం సర్టిఫికెట్ ద్వారా పింఛన్ పొందుతున్నట్లు చెప్పారు. రెండు నెలల క్రితం తమ గ్రామంలో పింఛన్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ అనంతరం పింఛను నిలిపివేశారని తెలిపారు. దీనిపై వెల్ఫేర్ అసిస్టెంట్‌ను, పంచాయతీ కార్యదర్శిని అడగ్గా, తప్పుడు సర్టిఫికేట్ అని ఎంపీడీవో కార్యాలయంలో కొంతమంది ఫిర్యాదు చేయడంతో పింఛన్ నిలిపివేయడం జరిగిందని వారు తెలిపారన్నారు. ఈ విషయమై ఎంపీడీవో సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి త్వరలో పింఛన్ అందజేస్తామని చెప్పారు.

వికలాంగులకు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాతరపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులకు దుప్పట్లు, పరికరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు కళ్ళు కోల్పోయిన బ్రెయిలీ అసాధారణ ప్రతిభతో లైన్ టైప్ పద్ధతిలో చదువుకొని తన 17వ ఏటనే ప్రొఫెసర్‌గా నియమించబడ్డారని తెలిపారు. అంధులు చదువుకునేందుకు వీలుగా బ్రెయిలీ లిపి రూపొందించారన్నారు. సంఘం నాయకులు నాలం ఆశాకుమారి, త్రివేణి, పూడిమడక స్వామి, మెరుగు నూకరాజు, మొల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎఎంఎఎల్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో బుధవారం కళాశాల యాజమాన్యం, ఎన్‌టి.రాజా బ్లడ్ బ్యాంక్, సాయానికి 10 రూపాయలు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని అనకాపల్లి వర్తక సంఘం గౌరవ కార్యదర్శి కొణతాల లక్ష్మీ నారాయణరావు (పెదబాబు) జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సుమారు 250 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్తదానం చేసేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థి దశ నుంచే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, సూపరింటెండెంట్ అనురాధ, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం హరిబాబు, ఎన్‌సిసి అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మాజీ మంత్రి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 66వ జన్మదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వాడ్రాపల్లి గ్రామంలో కొణతాల అభిమాని దాడి చిన్నారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం 250 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నాగవరం మాజీ సర్పంచ్ నేమాల పూర్ణ శంకర్రావు ఆధ్వర్యంలో రోగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొణతాల నీలకంఠేశ్వరరావు, బొడ్డెడ వెంకన్న, పోలమరశెట్టి నూకలయ్య, కాండ్రేగుల రామ జోగి నాయుడు, పెతకంశెట్టి శివాజీ, దాడి సన్యాసినాయుడు, కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

పింఛన్ల పేరిట వంచన చేసిన ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-అనకాపల్లి : తాము అధికారంలోకి వస్తే రూ.3వేలు పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు అవుతున్న పూర్తిస్థాయిలో ఇవ్వకుండా పింఛనుదారులను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వంచన చేశారని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల రూ.250 పెంచి రూ.2,750 ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి గొప్పలకు పోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వైసిపి హయాంలో నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తున్న పింఛన్లు ఏ మాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో 54 లక్షల మందికి పింఛన్లు ఇవ్వగా 34 లక్షలుగా తక్కువ చేసి చూపించి ప్రజలను మభ్యపెట్టడం జగన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి కొట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : మండల కేంద్రం పరవాడలో సంతబయలు వద్ద వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పింఛన్లను బుధవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పరవాడ మండలంలో ప్రస్తుతం 6405 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైలా వెంకట పద్మా లక్ష్మి శ్రీనివాస్, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూసి అప్పలరాజు, వైసిపి నాయకులు అన్నంరెడ్డి అజయ్ రాజ్, చుక్క రామునాయుడు, కోన రామారావు, ఎంపీడీఓ హేమ సుందరరావురావు పాల్గొన్నారు.

అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచిన పింఛన్‌తో అవ్వ తాతలకు భరోసా కలిగిందని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. మండలంలోని మామిడిపాలెం గ్రామంలో బుధవారం నూతన పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అన్నం చెల్లయమ్మ, పూడి వరదేశ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు బాదం అప్పలనాయుడు, గ్రామ వైసిపి అధ్యక్షులు సేనాపతి హరికృష్ణ, కరణం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

వాలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి

-మాడుగులలో వైసిపి గెలుపు ఖాయం - ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి- చీడికాడ: వాలంటీర్లు బాధ్యతా యుతంగా పని చేసి ప్రజలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. చీడికాడ తులసి కళ్యాణ మండపంలో మండలానికి చెందిన వాలంటీర్లతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు మాట్లాడుతూ. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాల అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ప్రవేశ పెట్టారన్నారు. గ్రామాల్లోనే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయం వ్యవస్థను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి పని అయిపోయిందని, గ్రామాల్లో ఏమి చెప్పలేని పరిస్థితిలో టిడిపి పార్టీ ఉందన్నారు. గ్రామాల్లో టిడిపి ఇదేం కర్మ కార్యక్రమం ఎందుకు చేస్తుందో అర్థం కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీలు పెట్టి రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. నియోజవర్గంలో ముగ్గురు టిడిపి నాయకులు సీటు కోసం తిరుగుతున్నారని, వారిలో ఎవరికి సీటు ఇచ్చినా మళ్లీ వైసిపి విజయం ఖాయమని జోస్యం చెప్పారు. గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. లంచం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కురచా జయమ్మ నారాయణమూర్తి, జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి జానకిరామ్, వైస్ ఎంపీపీలు స్వాతి కొండబాబు, చినమ్మలు, ఎంపీడీవో జయప్రకాశరావు, తహసిల్దార్ బివి రాణి, మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు, యూత్ కన్వీనర్ స్వామి నాయుడు, వైసిపి నాయకులు ఎర్ర అప్పారావు, సుంకరి శ్రీనివాసరావు, పరువాడ రామారావు, అప్పారావు, రామకృష్ణ వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూడి

దగ్ధమైన ఇంటి వద్ద బాధితుడు

తూటిపాలలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-మాకవరపాలెం: తూటిపాల గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ ఇల్లు దగ్ధమైంది. బాధితుడు అందించిన వివరాలు.. గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ సోమవారం బంధువుల ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఇల్లు కాళీ బూడిదైంది. వర్షం కురవడంతో రాత్రి సమయంలో పిడుగు పడిందా లేదా విద్యుత్ షాక్ తో ఇల్లు కాలిపోయిందా అనేది తెలియ లేదు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఇంటికి వచ్చి చూసేసరికి ఇల్లు పూర్తిగా కాలి పోయింది. ఇంట్లో ఉన్న సామాగ్రితో పాటు లక్ష రూపాయల నగదు దగ్ధమైందని బాధితులు అధికారులకు తెలిపారు. దీంతో రెవెన్యూ అధికారులు ఇంటిని పరిశీలించారు.

మాట్లాడుతున్న డైరెక్టర్

గబ్బాడలో వృద్ధాశ్రమం ప్రారంభం

ప్రజాశక్తి - నర్సీపట్నం రూరల్: అనకాపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ సమీపంలో వృద్ధాశ్రమాన్ని తెలంగాణా రాష్ట్రం పోలీస్ అకాడమీ డైరెక్టర్ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లండన్లో ఉంటున్న ప్రవాస భారతీయుడు చంద్రశేఖర్ ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండ ఆదిలక్ష్మీ మాట్లాడుతూ, ఏ ఆదరణ లేని వారి కోసం ఇలాంటి ఆశ్రమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, వైసిపి సీనియర్ నాయకులు గుడబండి నాగేశ్వరరావు, నర్సీపట్నం సబ్ జైలు సూపరిండెంటెంట్ ఎం. సన్యాసిరావు, వృద్ధాశ్రమం నిర్వాహకులు చంద్రశేఖర్, మాధవ్, భూజాత, టీడీపీ కౌన్సిలర్ శ్రీకాంత్, గబ్బాడ సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ పాల్గొన్నారు.

మేడివాడ విద్యార్థుల ఔదార్యం

బాధితుడు నీరజ్‌కు రూ.5095 ఆర్థిక సహాయం

ప్రజాశక్తి -కొత్తకోట: బోన్ మేరోతో బాధపడుతున్న కొత్తకోట పాఠశాల విద్యార్థి గట్రెడ్డి నీరజ్‌కి మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూ.5095 అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. తమ లాగే చదువుకుంటున్న విద్యార్థి నీరజ్ తీవ్రమైన వ్యాధి భారిన పడటంతో వారంతా చలించి పోయారు. కొంతమంది విద్యార్థినులు గ్రామంలో తిరిగి నీరజ్ పరిస్థితిని చెప్పి వారు ఇచ్చిన కొద్దిపాటి నగదుతో పాటు విద్యార్థులు తమ వంతు సహాయంగా మరి కొంత ధనంను కలిపి.. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయలక్ష్మీకి అందజేశారు. విద్యార్థులు సేవాతత్పరతను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జీపిఎస్ నాయుడు, బి.రమణాజి అభినందించారు.

హెచ్ఎం కు నగదు ఇస్తున్న విద్యార్థులు

యువశక్తిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్: నిరుద్యోగ యువతకు దిశా నిర్దేశం చేయడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరుతో చేపట్టే బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర కోరారు. బుధవారం యువశక్తిపై నర్సీపట్నంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, జగన్ పరిపాలనలో యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటుందన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయకపోవడం శోచనీయమన్నారు. మున్సిపాలిటీ 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అవసరమైన ఒక్క పరిశ్రమను కూడా మంత్రి రాష్ట్రానికి తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు కొత్తకోట రామశేఖర్, దేశెట్టి సూరిభూమి, ప్రగడ ప్రవీణ్, ముత్యాల నర్సింగరావు, వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

పింఛను రద్దుపై నిరసన

ప్రజాశక్తి-యస్.రాయవరం: మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన కూండ్రపు బంగారమ్మ పెన్షన్ నిలుపుదల చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.అప్పలరాజు తెలిపారు. బుధవారం ధర్మవరం అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేపట్టారు. పెన్షన్ నిలుపుదలపై సచివాలయం అధికారులను అడుగగా సరైన సమాధానం చెప్పలేదన్నారు. దీంతో స్పందనలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.పెన్షన్ తొలగింపు పై విచారణ జరిపించగా ఆమెకు సంబంధించి హౌస్ హోల్డ్‌లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లు నమోదు కావడంతో ఆమెకు పింఛను నిలుపుదల చేసినట్లు ఎండార్స్ మెంట్ ఇచ్చారని తెలిపారు. బంగారమ్మ ఇంట్లో ఎవరూ లేరని తాను ఒకదానినే ఉన్నానని, తనకు ఎవరూ దిక్కు మొక్కు లేరని తెలిపింది.ఆరోగ్యం కూడా బాగోలేదు. మందులు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నానని తెలిపింది.అధికారులు స్పందించి మానవతా ధృక్పధంతో తన కష్టాన్ని అర్థం చేసుకుని నిలుపుదల చేసిన పింఛను ఇప్పించి తనను ఆదుకోవాలని కోరింది.

నిరసన చేపడుతున్న అప్పలరాజు, లబ్ధిదారులు

గోకులపాడులో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి యస్.రాయవరం: రాష్ట్రం లోని పేదలు, బడుగు బలహీన వర్గాల మేలు కోరే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. బుధవారం తిమ్మాపురం పంచాయతీ పరిధిలోని గోకులపాడు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు స్థానిక మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , నవరత్నాలు పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్క పేదవారికి పథకాలు వర్తింపచేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు నూకి నాయుడు, పెద ఈశ్వరరావు, మందగొదుల రమణ, సింహాద్రి, శ్రీను, బాబ్జి, గణేష్, అధికారులు, సచివాలయ, వాలంటీర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబూరావు

పట్టా ఇచ్చారు.. స్థలం ఏదీ?

ప్రజాశక్తి -మాకవరపాలెం: జగనన్న కాలనీలో ఇల్లు పట్టా మంజూరు చేసి ఏడాది కాలం గడుస్తున్నా ఇల్లు మాత్రం కట్ట వద్దంటున్నారని తూటి పాల జగనన్న లబ్ధిదారి స్వర్ణలత ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె తన గోడును విలేకర్లకు వెల్లబోసుకుంది. తూటిపాల గ్రామంలో 28 మందికి జగనన్న కాలనీలో పట్టాలు ఇచ్చి, స్థలాలు చూపించారని, కానీ, తనను ఇంటిని కట్టుకోనీయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. హౌసింగ్ జెఈ రామలింగస్వామిని వివరణ కోరగా స్వర్ణలత అనే మహిళ పట్టా పొందిన తర్వాత ఈ కెవైసీ చేయించుకోలేదని, దీంతో ఆమె జగనన్న ఇల్లు పట్టా రద్దు చేశారన్నారు. మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు.


పట్టాను చూపుతున్న మహిళ

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దు

ప్రజాశక్తి- కోటవురట్ల: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని సర్పంచ్ అనిల్ కుమార్ సూచించారు. బుధవారం కోటవురట్ల సచివాలయంలో లింక్ స్కీమ్ వర్కర్ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. లింకు వర్కర్, స్కీమ్ జోనల్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, బాధితులకు సహకారాలు అందజేస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ రాంబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్

సమస్యలపై 108 సిబ్బంది వినతి

ప్రజాశక్తి-మాడుగుల:ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచాలని 108 సిబ్బంది ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. తారువా క్యాంప్ కార్యాలయంలో బుదవారం బూడి కలిసిన సిబ్బంది, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు మేరకు తమను వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని కోరారు.

వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

శంకుస్థాపన చేస్తున్న నేతలు

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలోనీ అర్బన్ కాలనీలో కాలువల నిర్మాణానికి బుదవారం శంకుస్థాపన చేశారు. కాలనీలో పలు డ్రైనేజీల నిర్మాణం చేపట్ట నున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, వైస్ సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాసరావు, పేరుమాల్ల వెంకటరావు, కుక్కర మోద కొండ, మహేశ్వరి, శ్రీదర్, బొమ్మిశెట్టి శ్రీను, ఎడ్ల హేమంత్,ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని వేంపాడు రైతు భరోసా వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళారులు, మధ్యవర్తుల వద్ద రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు సీఎం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గతంలో మును పెన్నడూ లేని విధంగా రైతులకు సేవలు అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిక్కాల రామారావు, పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ సూరకాసుల రామలక్ష్మి, సూరకాసుల గోవింద్, బొల్లం బాబ్జి, నరసింహమూర్తి, చంద్రరావు, వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్ సిఐగా రమణయ్య

ప్రజాశక్తి - నర్సీపట్నం రూరల్: నర్సీపట్నం రురల్ సిఐ గా విశాఖ నుండి బదిలీపై వచ్చిన రమణయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నర్సీపట్నం రురల్ సిఐగా పని చేసిన కె.శ్రీనివాస్‌రావు విఆర్‌కు బదిలీ పై వెళ్లారు.విశాఖ విఆర్ నుంచి బదిలీ పై వచ్చి నర్సీపట్నం సిఐగా రమణయ్య బాద్యతలు చేపట్టారు. ఆయనకు రూరల్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

అనధికారిక లే-అవుట్‌లో హెచ్చరిక బోర్డులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో ఎండపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న అనధికారిక లే అవుట్‌పై మండల అధికారులు కొరడా ఘులిపించారు. సర్వే నెంబర్ 29, 30-1,30-2,30-3, 31-3లో 3.44 ఎకరాల విస్తీర్ణం కు సంబంధించి ఎటువంటి దరఖాస్తు, అనుమతులుగాని పొందకుండా పనులు చేపడుతున్న విషయంపై ఈనెల 2న అనధికారికంగా లే అవుట్ల పేరుతో ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి తహశీల్దార్ జానకమ్మ, గ్రామస్థాయి అధికారులు సతీష్, స్థానిక సర్పంచ్ పావని కొరడా ఘులిపించారు. మేరకు సంబంధిత సంబంధిత భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అనుమతులు పొందనందున సదరు భూమి స్థలాలు కొనుగోలు చేయరాదని, అదేవిధంగా విక్రయించరాదని బోర్డులో తెలిపారు.. లే అవుట్ నిబంధనలను అధికారులు సూచించారు.

ఆ నిబంధనలు ఇలా ఉన్నాయి:

తొలిత గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకోవాలి వాటిని పంచాయతీ సెక్రెటరీ పరిశీలించాలి. సక్రమంగా లేక పోతే తిరస్కరించాలి. అన్ని సక్రమంగా ఉంటే పంచాయతీ సెక్రెటరీ టెక్నికల్ అదారిటికి పంపిస్తారు. టెక్నికల్ అథారిటీ లేఔట్ల వద్ద అన్ని వసతులు కల్పించాలని ఆదేశాలు ఇస్తుంది. వసతుల్లో ప్రధానమైనవి మంచినీటి సౌకర్యం, వీధి దీపాల సౌకర్యం కల్పించాలి. లేఅవుట్ స్థలం ఉమ్మడి భూమి పై ఉండకూడదు. ఉమ్మడి స్థలం అయితే గనుక పంచాయతీ పేరు మీద రిజిస్టర్ చేయించాల్సి ఉంటుంది. ఈ వసతులు నిర్ణిత సమయంలోనే పూర్తి చేయాలి. తదుపరి పంచాయతీ సెక్రటరీ వసతులు పరిశీలించి సక్రమంగా ఉన్నట్లయితే ఆమోదానికి పంపుతారు. తదుపరి టెక్నికల్ టీం పరిశీలిస్తుంది. వసతుల కల్పన టెక్నికల్ టీము ఆమోదం పొందిన తరువాత లేఅవుట్లో 15శాతం భూమి పంచాయతీ పేరు మీద మార్ట్ గేజ్ చేయాల్సి ఉంటుంది. లే అవుట్ వద్ద వసతుల కల్పన సక్రమంగా లేకపోతే పంచాయతీ పేరు మీద గల 15శాతం భూమి విక్రయించి వసతులు కల్పిస్తారు. అదేవిధంగా లేవట్ కు సంబంధించి రోడ్డు విస్తీర్ణం 33 అడుగులు ఉండాల్సి ఉంటుంది. వీటన్నింటి కంటే ముందు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే ప్రభుత్వానికి మార్కెట్ విలువలో 9శాతం చెల్లించాల్సి ఉంటుంది.

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న అధికారులు

ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి చెప్పారు. ఎపి స్కిల్ ట్రైనింగ్ డిపార్టుమెంటు ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యాన స్కిల్ హబ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతీయువకులకు వివిధ మల్టీ నేషనల్ కంపెనీల నియామక, కోర్సు పూర్తిచేసిన పత్రాలను బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, యువతకు జీవనోపాధిని కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 స్కిల్ నైపుణ్య కళాశాలలు ఏర్పాటుచేస్తే విశాఖలో 3 ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తనలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడి తోటి వారికి స్కిల్ సెంటర్స్, స్కిల్ హబ్స్ ఉపయోగాలను తెలియజేయాలని సూచించారు.

ఎపిఎస్ఎస్‌డిసి, షీడ్ ఎపిఎండి సిఇఒ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని యువతీయువకులు ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ఇడి ఎంకెవి.శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో మరిన్ని స్కిల్ సెంటర్స్ నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసెందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. విశాఖలో స్కిల్ హబ్స్ ద్వారా సుమారు 210 మంది నైపుణ్య శిక్షణ పొందుతున్నారని, వీరిలో 22 మంది పలు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. మేయర్ జి.వెంకట హరికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రాలను యువత వినియోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ సాయి చైతన్య, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎంఎస్.శోభారాణి, జెడి ఎం.కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందిస్తున్న శ్రీధర్‌రెడ్డి తదితరులు

కెఎం శ్రీనివాస్‌కు పితృవియోగం

సిపిఎం, సిఐటియు నేతల సంతాపం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఉక్కునగరం

సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెఎం.శ్రీనివాస్ తండ్రి వామపక్ష ఉద్యమాల అభిమాని, సిపిఎం సానుభూతి పరులు కె.వెంకటేశ్వరరావు (80) బుధవారం రాత్రి 9గంటలకు అనారోగ్యంతో విశాఖలో మృతిచెందారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని గోరంట్ల వారిపాలెంనకు చెందిన వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాల పట్ల ఆకర్షితులై అభ్యుదయ భావజాలంతో జీవనం సాగిస్తున్నారు. అకస్మాత్తుగా బుధవారం రాత్రి కూర్మన్నపాలెం లోని వుడా ఫేజ్-7లో గల వారి గృహంలో వెంకటేశ్వరరావు మృతిచెందారు. కెఎం శ్రీనివాస్ స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకునిగా పనిచేస్తున్నారు. వీరి తండ్రి వెంకటేశ్వరరావు కుటుంబం తొలి నుంచీ కమ్యూనిస్టు రాజకీయాలతో పెనవేసుకున్న కుటుంబంగా గుర్తింపు ఉంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో పలు ప్రధాన కార్యక్రమాల్లో వెంకటేశ్వరరావు చురుగ్గా పాల్గొన్నారు. కూర్మన్నపాలెం వద్ద కొనసాగుతున్న నిరసన దీక్షలలోనూ గతంలో ఈయన పాల్గొని సంఘీభావం తెలిపారు.

విశాఖలోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం నిర్మాణంలో వెంకటేశ్వరరావు కీలకంగా పని చేశారు. కార్యాలయం పునాదులు తీసే సమయం నుంచి స్లాబు వేసే వరకు దగ్గరుండి అన్ని పనులూ చూసుకున్నారు. ఎడిషన్ కార్యాలయం చుట్టూ మొక్కలు పెంచి, ఎరువులు సైతం ఆయనే వేయించారు. మొక్కలకు నీరు పెట్టించేవారు. ప్రజాశక్తి పాఠకునిగా ఉంటూ ఎంతోమంది పాఠకులను చేర్పించారు.



సిపిఎం, సిఐటియు నేతల సంతాపం

వెంకటేశ్వరరావు మృతికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం, బి.గంగారావు, కుమార్, మణి తదితరులంతా తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. గురువారం ఉదయం వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని అవయవ దానం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించనున్నారు. కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, ప్రజాసంఘాలకు చెందిన నాయకులంతా విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించనున్నారు.

బస్సు స్టాండ్‌లోకి ప్రైవేట్ బస్సు

ఆర్‌టిసి డ్రైవర్ అడ్డగింత

ప్రజాశక్తి-మాకవరపాలెం:మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ లోకి తరచూ ప్రైవేటు బస్సులు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ఎస్‌ఆర్‌ఎమ్‌టి ప్రైవేట్ బస్సు బస్ స్టాండ్‌లోకి రావడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ గుర్తించి ఆ బస్సుని అడ్డగించారు. ఆ బస్సులో ఉన్న ప్రయాణికులను దించేసి ఆర్‌టిసి బస్సుల్లోకి ఎక్కించారు. ఈ మేరకు డిపో మేనేజర్‌కి డ్రైవర్ ఫిర్యాదు చేశారు.

బస్ స్టాప్‌లోకి వచ్చిన బస్